క్లుప్తంగా

సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



దర్శించుకుంటున్న దివాకర్‌రావు

మంచిర్యాలఅర్బన్: పాతమంచిర్యాల సాయిబాబా ఆలయంలో శనివారం ఆలయ సప్తమ వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి. వేదపండితులు దుద్దిళ్ల మనోహరశర్మ పర్యవేక్షణలో జలాభిషేకం, హోమం నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. గోనే శ్యాంసుదర్‌రావు అన్నదానం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావుతో పాటు ఆలయ కమిటీ సభ్యులు నరేష్, తిరుపతి, మల్లేష్‌తో పాటు పలువురు బాబాను దర్శించుకున్నారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

కోటపల్లి: మండలంలోని పార్‌పల్లిలో కొలువై ఉన్న శ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభమవుతున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఏలేశ్వరం రామేశాచార్యులు తెలిపారు. రెండు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

కల్వరి అనాథ ఆశ్రమం సెక్రెటరీకి అవార్డు

మంచిర్యాలటౌన్: పట్టణంలోని కల్వరి యువ శక్తి అనాథ ఆశ్రమం జనరల్ సెక్రెటరీ పద్మ కుమార్‌కు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధాత్రి రత్న సేవ అవార్డు అందుకున్నారు. ప్రముఖ సైకాలజిస్టు డాక్టర్ ప్రియా చౌదరి చేతుల మీదుగా ఈ అవార్డును పొందినట్లు ఆమె తెలిపారు.

టైలరింగ్ కేంద్రం ప్రారంభం



కుట్టుశిక్షణా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్సై శ్వేత

భీమారం: మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు కుట్టుమిషన్ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని ఎస్సై శ్వేత పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భీమారంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణా కేంద్రాన్ని శనివారం ధ్వామె ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు చేకూర్తి సత్యనారాయణ రెడ్డి, పాడేటి రవి, లయన్స్ క్లబ్ పీఆర్‌ఓ ఉస్కమల్ల పున్నంచందు, ప్రోగ్రాం ఇన్‌చార్జి పెండ్రి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

'వేలాల'లో 5వ గిరి ప్రదక్షిణ



గట్టుపై గిరిప్రదక్షిణలో భక్తులు

జైపూర్: మండలంలోని వేలాల గట్టు మల్లన్న స్వామి సన్నిధిలో శనివారం 5వ గిరి ప్రదక్షిణ కార్యక్రమం వైభవంగా చేపట్టారు. చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సురేశ్ ఆత్మారాం మహరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిప్రదక్షిణకు ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. స్వామిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

నిర్ధారణ అయితే క్రమశిక్షణ చర్యలు

మంచిర్యాలఅగ్రికల్చర్: జిల్లా కేంద్రంలోని గిరిజన రెసిడెన్షియల్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నైతం శ్రీనివాస్, ఓ మహిళకు సంబంధించి లైంగిక వేధింపుల కేసులో తప్పు నిర్ధారణ అయితే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని లోకల్ కంప్లయింట్ కమిటీ సభ్యురాలు, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేసు పరిష్కారానికి కలెక్టర్ ఆదేశాల ప్రకారం లోకల్ కంప్లయింట్ కమిటీ ఏర్పాటు చేశామని, లైంగిక వేధింపులకు సంబంధించిన కేసులో లోకల్ కంప్లయింట్ కమిటీ ప్రతినిధులు వారు పని చేస్తున్న ప్రదేశాల్లో ప్రాథమిక విచారణ చేపట్టినట్లు, వివరాలను సమగ్రంగా పరిశీలించి తుది చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నాగాపూర్‌లో 'పొలంబాట'

చెన్నూర్‌రూరల్: మండలంలోని కొమ్మెర సెక్షన్ పరిధిలోని నాగాపూర్ గ్రామంలో ట్రాన్స్‌కో అధికారులు శనివారం పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ వినియోగంపై పాటించాల్సిన జాగ్రత్తలపై రైతులకు తెలియజేశారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల భద్రత, వ్యవసాయ పంపుసెట్ల వినియోగం, ఆటోమెటిక్ స్టార్టర్ల వాడకంతో కలిగే నష్టాల గురించి వివరించారు. కనెక్షన్ రుసుములు మీ సేవా ద్వారా మాత్రమే చెల్లించి రశీదు పొందాలన్నారు. ఏఈ కేశెట్టి శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.



తాండూర్: మహిళా పోలీసులను సన్మానిస్తూ..



కోటపల్లి: బహుమతి అందజేస్తున్న సీఐ, ఎస్సై



చెన్నూర్: భీమారం ఎస్సై శ్వేతను సన్మానిస్తున్న జడ్జి రవి



హాజీపూర్‌లో మాజీ జెడ్పీటీసీని సన్మానిస్తూ...



కాసిపేట గనిపై మహిళలను సన్మానిస్తూ...

ఘనంగా మహిళా దినోత్సవం

సాక్షి నెట్‌వర్క్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఉద్యోగ విధులు నిర్వర్తిస్తున్న మహిళా ఉపాధ్యాయులను, వైద్యసిబ్బందిని, మహిళా పోలీసులను, పారిశుధ్య కార్మికులను, మహిళ సంఘాలు, సేవా సంస్థల మహిళలను, వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. పలుచోట్ల మహిళా ఉద్యోగులకు ఆటలపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించి ప్రగతి సాధించాలని వక్తలు ఆకాంక్షించారు. నిరక్షరాస్యులైన మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. గనులపై జరిగిన కార్యక్రమాల్లో అధికారులు మాట్లాడుతూ.. సింగరేణి యాజమాన్యం పురుషులతో పాటు మహిళలకు సమాన అవకాశాలు కల్పిస్తుందన్నారు. మహిళలు పట్టుబడితే సాధించలేనిది ఏదీ లేదన్నారు. నేడు మహిళలు అనేక రంగాల్లో అధిపతులుగా చలామని అవుతున్నారని తెలిపారు. గృహిణిగానే కాకుండా సమాజంలో వివిధ హోదాల్లో వివిధ రంగాల్లో కూడా తమదైన ముద్ర వేసుకోవాలని, ఆర్థికంగా తమ కాళ్లమీద తాము నిలబడాలని సూచించారు. ఉత్తమ మహిళా ఉద్యోగులను సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మంచిర్యాలఅర్బన్: ఎస్సీ బాలికల వసతిగృహంలో...



నెన్నెల: అంగన్‌వాడీ టీచర్‌ను సన్మానిస్తూ..



లక్సెట్టిపేట: మహిళా న్యాయవాదికి సన్మానం



మందమర్రిరూరల్: ఏరియా జీఎంతో కలిసి కేక్ కట్ చేస్తున్న సేవా సమితి అధ్యక్షురాలు స్వరూపరాణి



పాతమంచిర్యాల: మాట్లాడుతున్న నీలకంఠేశ్వర్‌రావు



జన్నారం: పొనకల్ జీపీలో...



రామకృష్ణాపూర్: సీహెచ్‌సీలో...



దండేపల్లి: ఆశాకార్యకర్తలను సన్మానిస్తూ...



బెల్లంపల్లి: మహిళలను సన్మానిస్తున్న ఏఎంజీ, శ్రీదేవి



మంచిర్యాలఅర్బన్: మాట్లాడుతున్న షీటీం ఎస్సై



భీమారం: నర్సింగాపూర్‌లో...



శ్రీరాంపూర్: మాట్లాడుతున్న ఉమారాణి



జైపూర్: ఐకే1ఏ గనిపై ఏటీయూసీ ఆధ్వర్యంలో...



మంచిర్యాలటౌన్: న్యాయవాది అలేఖ్య ఆధ్వర్యంలో..



మంచిర్యాలటౌన్: టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో...

'సాహిత్య రాత్రి'కి స్పందన

జన్నారం: మండల కేంద్రంలోని స్లేట్ ఎక్స్‌లెన్స్ స్కూల్లో నిర్వహించిన 'సాహిత్య రాత్రి' కార్యక్రమానికి స్పందన లభించిందింది. విద్యార్థుల్లో సాహిత్యంపై ఆసక్తి పెంపొందించేందుకు ప్రత్యేకంగా శనివారం 'సాహిత్య రాత్రి' ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు 120మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ఆంగ్లం, తెలుగు, హిందీ, ఫ్రెంచ్ భాషల సాహిత్యాన్ని విశ్లేషిస్తూ చర్చలు, వాదోపవాదాలు (డిబేట్స్), సాహిత్య శైలుల(జాన్రస్) విశ్లేషణ లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు చేసిన సాహిత్య కార్యక్రమం చూపరులను ఆకట్టుకుంది. శనివారం సాయంత్రం నుంచి ఆదివారం మధ్యాహ్నం వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్న



సాహిత్య పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ట్లు స్లేట్ విద్యాసంస్థల చైర్మన్ ఏనుగు శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను ఉపయోగించుకొని తమ సాహిత్య పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్యామ్ లాల్, ఏడీలు రయీస్, అస్మా, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రధాన రహదారి పక్కన షెడ్ల తొలగింపు

బెల్లంపల్లి: బెల్లంపల్లి మున్సిపాలిటీ బజారు ఏరియా ప్రాంతంలోని ప్రధాన రహదారి పక్కన, ఫుట్ పాత్‌పై అక్రమంగా ఏర్పాటు చేసిన షెడ్ల తొలగింపునకు శనివారం మున్సిపల్ అధికారులు శ్రీకారం చుట్టారు. రోడ్డుపై తాత్కాలికంగా ఏర్పాటు చేసిన షెడ్లను కాంటా (బీఆర్ అంబేడ్కర్) చౌరస్తా వద్ద నుంచి పాత బస్టాండ్ వరకు జేసీబీతో కూల్చివేశారు. పాత బస్టాండ్ చౌరస్తా వద్ద కొందరు వ్యాపారులు, స్థానికులు జేసీబీని అడ్డుకున్నారు. దీంతో మున్సిపల్ అధికారులు, వ్యాపారుల మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. ఎన్నిసార్లు కూల్చివే



అధికారులను నిలదీస్తున్న స్థానికులు

తలకు పాల్పడతారని పలువురు ప్రశ్నించారు. దీంతో కూల్చివేతలను నిలుపుదల చేసి మున్సిపల్ సిబ్బంది వెళ్లిపోయారు. కాగా రోడ్డుకు ఓ వైపు మాత్రమే కూల్చివేయడం చర్చనీయాంశమైంది.

సంక్షిప్త వార్తలు

'శాంతియుత జీవనం మన హక్కు'

దండేపల్లి: శాంతియుత జీవనం మనహక్కు 'అనుమానితుల సమాచారం ఇద్దాం–పోలీసులకు సహకరించి, బంగారు భవిష్యత్తుకు కలిసికట్టుగా అడుగేద్దాం' అనే నినాదాలతో తెలంగాణ ట్రైబల్ అసోసియేషన్ యూత్ పోస్టర్లు శనివారం ముద్రించారు. దండేపల్లి మండల కేంద్రంతోపాటు ముత్యంపేట, మేదరిపేట గ్రామాల్లో అతికించారు.

పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

దండేపల్లి: మండలంలోని వెల్గనూర్ గ్రామానికి చెందిన కొప్పుల తిరుపతి స్మార్ట్‌ఫోన్‌ను ఇటీవల పోగొట్టుకున్నాడు.పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోలీసులు గుర్తించి ఎస్సై తహసీనొద్దీన్ శనివారం తిరుపతికి అప్పగించారు.

పోస్టర్ ఆవిష్కరణ

జన్నారం: హైదరబాద్‌లో నిర్వహించే అఖిల భారత పద్మశాలీ మహాసభకు తరలిరావాలని మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు చెటిపెల్లి గంగయ్య కోరారు. మండలకేంద్రంలో శనివారం మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు.

నకిలీ పత్తి విత్తనాలు అమ్మితే చర్యలు

తాండూర్: నకిలీ పత్తి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కిరణ్‌కుమార్ అన్నారు. తాండూర్ మండలంలోని రేచిని, గోపాల్‌నగర్ తదితర గ్రామాల్లోని అనుమానాస్పద వ్యక్తుల ఇళ్లలో, ఫెర్టిలైజర్ షాపుల్లో శనివారం తనిఖీలు చేపట్టారు.

కఠినంగా శిక్షించాలి

లక్సెట్టిపేట: జగిత్యాల జిల్లాలోని సారంగపూర్ మండలం నగునూర్‌లో అంబేడ్కర్ విగ్రహాన్ని అవమానించిన వారిని కఠినంగా శిక్షించాలని మండలంలోని అంబేడ్కర్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. అంబేడ్కర్ ఫొటోకు పూలమాలలు వేసి క్షీరాభిషేకం చేశారు.

విజయవంతం చేయండి

నస్పూర్: వేములవాడలో ఈ నెల 10, 11, 12తేదీల్లో జరిగే దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి దేవి పోచన్న పిలుపునిచ్చారు. నాయకులతో కలిసి శనివారం ఆయన సీసీసీలో కరపత్రాలు ఆవిష్కరించారు.

ముగిసిన చిరుతల రామాయణం

వేమనపల్లి: మండలంలోని చామనపల్లిలో ఐదు రోజుల పాటు నిర్వహించిన నాటక ప్రదర్శన శనివారం రావన సంహారంతో ముగిసింది. గ్రామస్తులతో పాటు ఔత్సాహికులు విరాళాలు ఇవ్వగా, మాజీ జెడ్పీటీసీ ఆర్.సంతోష్‌కుమార్ తనవంతుగా రూ.20వేల విరాళం అందజేశారు.

పోడు పట్టాలకు బ్యాంకు రుణాలివ్వాలి

వేమనపల్లి: ఆర్వో ఎఫ్ఆర్ పట్టాలు ఉన్న ప్రతి గిరిజన రైతుకు బ్యాంకు రుణాలు ఇవ్వాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండలంలోని బొమ్మెన గ్రామంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆదివాసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాగాల రాజన్న, పున్నం, రమేష్, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

శ్రీరాంపూర్: నస్పూర్ మండల పరిధిలోని సీతారాంపల్లి గ్రామానికి చెందిన గొరగంటి సాయి కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆ నిరుపేద కుటుంబానికి శనివారం పద్మనాయక వెలమ సంక్షేమ సంఘం, స్థానిక కాంగ్రెస్ నాయకులు తమ వంతుగా రూ.35వేలు బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జగన్ మోహన్‌రావు, మాసుపెద్ది కృష్ణారావు, పుల్లూరి శ్రీనివాస్‌రావు, బొలిశెట్టి మల్లేశ్, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలి



మాట్లాడుతున్న ఏ. మహేశ్వరీ

పాతమంచిర్యాల: ప్రభుత్వం మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏ.మహేశ్వరీ అన్నారు. శని వారం జిల్లా కేంద్రంలోని చార్వాక ట్రస్టు భ వన్‌లో అంతర్జాతీయ శ్రామిక మహిళా ది నో త్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు పని ప్రదేశాల్లో రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు స మ్మక్క ఉమారాణి, పద్మ, సునీత, విజయ, ప్రమీలా, రంజిత్, సంకె రవి, దూలం శ్రీని వాస్ ప్రకాష్, జయరావ్, చందు పాల్గొన్నా రు.

సంస్థను కాపాడుకోవాలి


శ్రీరాంపూర్: సింగరేణి సంస్థను కాపాడుకోవాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రీజియన్ అధ్యక్షుడు సమ్ము రాజయ్య తెలిపారు. శ్రీరాంపూర్ ఓసీపీని శనివారం ఆయన సందర్శించి కార్మికుల సమ్యలను తెలుసుకున్నారు. సంస్థలో రాజకీయ జోక్యం పెరిగిందని, ఆర్థిక క్రమశిక్షణ లోపించిందన్నారు. భూగర్భ గనుల స్థానంలో ఓసీపీలు చేస్తున్నారన్నారు. దీన్ని అడ్డుకోవాలన్నారు. సమస్యలను ఎమ్మెల్సీ కోదండరాం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో ఆ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కుమారస్వామి, ఉపాధ్యక్షులు జైపాల్‌సింగ్, ఏరియా కార్యదర్శి సారయ్య, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమానికి బడ్జెట్ కేటాయించాలి

పాతమంచిర్యాల: అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో బీసీ సంక్షేమానికి రూ.31వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అక్కల రమేష్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

పాతమంచిర్యాల: జగిత్యాల జిల్లాలో 10రోజుల క్రితం ఆశా వర్కర్‌పై అత్యాచారం, దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) జిల్లా అధ్యక్షురాలు సమ్మక్క డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో శనివారం ప్లకార్డులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆశా ఐద్వా నాయకురాలు ఉమారాణి, పద్మ, సీఐటీయూ నాయకులు దుంపల రంజిత్, దూలం శ్రీనివాస్, బోడంకి చందు, సీపీఎం జిల్లా కార్యదర్శి సంకెరవి పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఆశా వర్కర్ యూనియన్ సభ్యులు

చదువుతోనే ఉన్నత భవిష్యత్

- ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు

మంచిర్యాలఅర్బన్: చదువుతోనే ఉన్నత భవిష్యత్తుంటుందని.. ప్రణాళికతో చదివితే ప్రయోజకులవుతారని ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు అన్నారు. స్థానిక రాజీవ్‌నగర్‌లోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో డీఎంఎఫ్‌టీ నిధులు రూ.90లక్షల వ్యయంతో పిల్లల వసతి కోసం అదనపు గదులు, సమగ్రశిక్ష నిధులు రూ.1కోటి35లక్షలతో నిర్మించిన తరగతి గదులను శనివారం ఆయన ప్రారంభించారు. విద్యార్థులు చదువులో రాణించి మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. కేజీబీవీ భవనం మెట్లపై కూర్చొని కాసేపు విద్యార్థులతో ముచ్చటించారు. సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆహారపట్టికపై ఆరా తీశారు. పిల్లలకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సుముఖత వ్యక్తం చేశారు. స్పోర్ట్స్ డ్రెస్సులు అందించాలని విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. విద్యార్థుల తల్లిదండ్రులకు వెయిటింగ్ హాల్ నిర్మాణం, ల్యాబ్ గదులు, డ్రెయినేజీ మరమ్మతులకు అంచనా వ్యయం వేసి పనులు ప్రారంభించాలని సంబంధితాధికారులను ఆదేశించారు. జపాన్ సకురా వెళ్లిన విద్యాసింగ్‌ను అభినందించారు. కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి యశోధర, ఎంఈవో మాళవీదేవి, ఎస్‌వో స్వప్న, డీఈ శ్రీనివాస్, ఏఈ బషీర్, ఉపాధ్యాయులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు

నారాయణ ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం


మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని నారాయణ జనరల్, సర్జికల్ ఆసుపత్రిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ సర్జన్ డాక్టర్ కళావతి మాట్లాడుతూ.. మహిళలందరూ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, పిల్లలను ఉత్తములుగా తీర్చిదిద్దాలని కోరారు. ఆసుపత్రి డైరెక్టర్ యోహాన్ మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలోనే మొట్టమొదటి మహిళా జనరల్ సర్జన్ సేవలు తమ ఆసుపత్రిలో ఉండడం సంతోషంగా ఉందన్నారు. జిల్లాలోని మహిళలందరూ వైద్య సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. ఉచిత వైద్య శిబిరంలో 200మంది ఉచితంగా ఓపీ, ల్యాబ్, స్కానింగ్‌ను వినియోగించుకోగా, మందులు పంపిణీ చేశారు.



ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్న డాక్టర్ కళావతి

కోర్టుల చుట్టూ తిరిగి సమయం వృథా చేసుకోవద్దు

లక్సెట్టిపేట/చెన్నూర్: క్షణికావేశంలో నేరాలు చేసి కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని వృథా చేసుకోవద్దని లక్సెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్ అన్నారు. రాజీ మార్గమే రాజామార్గమని, రాజీ పడితే ఇరువురు రాజులేనని చెన్నూర్ జూనియర్ సివిల్ జడ్జి పర్వతపు రవి అన్నారు. లక్సెట్టిపేట మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో, చెన్నూర్ కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. లక్సెట్టిపేటలో 1082కేసులు, చెన్నూర్‌లో 329కేసులు పరిష్కారమయ్యాయి. కార్యక్రమాల్లో లక్సెట్టిపేటలో బార్ అధ్యక్షుడు గడికొప్పుల కిరణ్‌కుమార్, ఏజీపీ వేల్పుల సత్యం, లీగల్ ఎయిడ్ రవీందర్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొనగా, చెన్నూర్‌లో సీఐ రవీందర్, బ్యాంక్ అధికారులు, న్యాయవాదులు పాల్గొన్నారు.



లక్సెట్టిపేట: మాట్లాడుతున్న జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్